క్లుప్తంగా

పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కడెం: మండలంలోని కొండకూర్ గ్రామంలో నూతన ఆలయంలో బుధవారం పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. అర్చకులు వేద మంత్రోచ్చరణల నడుమ ప్రతిష్ఠాపన, హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరై పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి రూ.లక్ష మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

కడెం: గర్భిణులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ జయలలిత అన్నారు. బుధవారం మండలంలోని పెద్దూర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన 'అనిమియా సే నిర్మల్ ముక్త్' కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, మహిళలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. గర్భిణులు చిరుధాన్యాలు, పండ్లను ఆహారంగా తీసుకోవాలన్నారు. సిబ్బంది నిర్మల, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

కూలీలు జాగ్రత్తగా ఉండాలి

ఖానాపూర్: ఉపాధి కూలీలు ఎండలతో జాగ్రత్తగా ఉండాలని పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. బుధవారం మండలంలోని పాత ఎల్లాపూర్‌లో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. పని ప్రాంతంలో కూలీలకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి వెంట మహేశ్, పుల్లయ్య, ప్రవీన్, పవన్, నర్సయ్య, సాయి తదితరులు ఉన్నారు.

గడ్‌చాంద ఎత్తిపోతల పథకం కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

లోకేశ్వరం: మండలంలోని గడ్‌చాందలో శ్రీలక్ష్మీనర్సింహ ఎత్తిపోతల పథకం కమిటీని గ్రామ పంచాయతీ ఆవరణలో ఎన్నికల అధికారులు శ్రీనివాస్, విజయ్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప థ కం కమిటి చెర్మన్‌గా సిరిపూరం గంగారావ్, ఉపాధ్యక్షుడిగా దాపూరం గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా గుమ్ముల ముత్తన్న, సభ్యులుగా కుమ్మరి గంగన్న, వసర రాణి, అక్కమ్మ, దేవిదాస్, సంజీవ్, గంగన్నను ఎన్నుకున్నారు. సర్పంచ్ వెంకట్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, బీఆర్ఎస్ కన్వీనర్ శ్యాంసుందర్ ఉన్నారు.

వీవోఏల కార్యవర్గం

ఖానాపూర్: ఇందిరా క్రాంతి పథకంలో పని చేసే వీవోఏలతో సీఐటీయూ అనుబంధ నియోజకవర్గ కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వీవోఏల నియోజకవర్గ అధ్యక్షురాలిగా లావణ్య, ఉపాధ్యక్షురాళ్లగా స్వప్న, జి.లావణ్య, కార్యదర్శిగా రవీందర్, సహాయ కార్యదర్శులుగా శ్రావణి, రవి, కోశాధికారిగా సురేష్, సభ్యులుగా శైలజ, వనిత, మమత, కవిత ఎన్నికయ్యారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని బిలోలిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ ప్రారభించారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు భుజంగ్‌రావు, శ్రీనివాస్‌రావు, నర్సింగ్‌రావు, భోజన్న పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

లక్ష్మణచాంద: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలోని పొట్టపెల్లి(కే)లో బుధవారం చోటు చేసుకుంది. గ్రామంలో పోతుగంటి భూమన్నకు చెందిన గేదె గ్రామ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ ఎల్ఐ సీతారాం ఘ టనా స్థలం పరిశీలించారు. గేదె విలువ రూ.30వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు. రాజు, నర్సయ్య ఉన్నారు.

'రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం'

కుంటాల: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనందరావు పటేల్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లింబా(బి), కుంటాల, దౌనెల్లి గ్రామాల్లో పర్యటించారు. అనంతరం కుంటాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రంలో అర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకే దళితబంధు పథకం ఇవ్వడంతో సామాన్యులకు అన్యాయం జరిగిందన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఆలూరి ప్రశాంత్, బైంసా పట్టణ అధ్యక్షుడు సాయినాథ్ తదితరులు ఉన్నారు.

వార్షికోత్సవంలో పాల్గొన్న మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి గ్రామంలో మహేశ్వర నందగిరి ఆశ్రమ వార్షికోత్సవంలో నిర్మల్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. బుధవారం ఆశ్రమంలో స్వామీజీలను సన్మానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో 'సర్కారు' సత్తా



అక్షిత 10 జీపీఏ



నిత్యశ్రీ, 10 జీపీఏ



ఐశ్వర్య 10 జీపీఏ



సుదీక్ష, 10జీపీఏ



హంసిని, 10జీపీఏ

నిర్మల్‌రూరల్: పదో తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 11 మంది బాలికలు 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ నీరడి గంగాశంకర్, సంస్కృతోపన్యాసకులు బి.వెంకట్ తెలిపారు. జి.అక్షిత, ఆర్. నిత్యశ్రీ, జి.ఐశ్వర్య, సీహెచ్ వైష్ణవి, ఎ.శైలజ, బి.అక్షిత, టి.సువర్చల, ఎం. కిరణ్మయి, ఎం.కీర్తి, సీహెచ్.రచన, ఎస్.వైష్ణవి 10 జీపీఏ సాధించగా, మరో 14 మంది విద్యార్థినులు 9.8 జీపీఏ పొందారని పేర్కొన్నారు.

సారంగపూర్: మండలంలో పదోతరగతి ఫలితాల్లో విద్యార్థులు 98.65శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆలూరు, బీరవెల్లి, మలక్‌చించోలి, ధని, కంకెట, కౌట్ల(బి), సారంగపూర్, స్వర్ణ గ్రామాల్లోని పాఠశాలలతోపాటు జామ్ కేజీబీవీ, జామ్ సాంఘీక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయంలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. సారంగపూర్ వివేకానంద పాఠశాలలోనూ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. జామ్‌లో గురుకుల బాలికల విద్యాలయం విద్యార్థిని కె. కృష్ణవేణి 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. దీంతో కృష్ణవేణిని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రిన్సిపాల్ రమకల్యాణి, సిబ్బంది అభినందించారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 129 మంది, మైనార్టీ పాఠశాల 37 మంది, రాజూరలో 8, తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో ఐదుగురు, బీర్నందిలో తొమ్మిది మంది, సుర్జాపూర్‌లో 12మంది, పాతఎల్లాపూర్ 24 మంది, సత్తనపల్లిలో 17 మంది, ఖానాపూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 32, బాలుర ఆశ్రమ పాఠశాలలో 29, బాలికల ఆశ్రమ పాఠశాలలో 26, ఎంజేపీ బాలుర 72 మంది, ఎంజేపీ బాలికల 79 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు.

మస్కాపూర్ కేజీబీవీలో 31 మందికి గాను 30 మంది, ఖానాపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో 20 మందికి గాను 19 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 530 మంది విద్యార్థులకు గాను 528 మంది ఉత్తీర్ణులయ్యారు. మస్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీపాద సుదీక్ష, మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో రాంసింగ్, నిశ్వంత్, మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో శ్రీహిత 10 జీపీఏ సాధించారు.

ముధోల్‌లో..

ముధోల్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ జె.లవీణ తెలిపారు. 10 జీపీఏ సాధించిన బి.శృతి, బి.నిలోచన, జి.మనోజ్ఞ, బి.రుషిక, జె.స్రవంతిని ఉపాధ్యాయులు అభినందించారు.

పెంబి మండలంలో..

పెంబి: పదో తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మందపల్లి కేజీబీవీలో హంసిని 10జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

మామడ మండలంలో



అభిజ్ఞరెడ్డి

మామడ: మండలంలో 312 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 311 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ఎంఈవో ముత్యం ఓ ప్రకటనలో తెలిపారు. కేజీబీవీలో 42 మంది, కొరిటికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 52 మంది, పొన్కల్ పాఠశాలలో 97 మంది, రాశిమెట్ల ఆశ్రమ పాఠశాలలో 24 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. మామడలో 97 మంది పరీక్షలు రాయగా 96 మంది ఉత్తీర్ణత పొందారు. కొరిటికల్ పాఠశాల విద్యార్థిని అభిజ్ఞరెడ్డి 10జీపీఏ, శ్రీహర్షిణి 9.8 జీపీఏ సాధించడంపై ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మామడలో రిషిక, సిద్దు, ప్రణవి, రాజేశ్వర్ 9.8 జీపీఏ, కేజీబీవీలో తేజస్విని, రాఘవి 9.7 జీపీఏ సాధించారు.

లోకేశ్వరం మండలంలో..



హారిక, 9.8 జీపీఏ



అక్షిత, 9.8 జీపీఏ



సంకీర్తన, 9.7జీపీఏ



చైతన్య, 9.7 జీపీఏ



నవ్య, 9.7 జీపీఏ

లోకేశ్వరం: పదో తరగతి ఫలితాల్లో మండలంలో 99 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి చంద్రకాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 65 మంది పరీక్ష రాయగా వందశాతం ఉత్తీర్ణత నమోదవగా చైతన్య, హరీశ్‌రెడ్డి, నవ్య 9.7 జీపీఏ సాధించారు. పంచగుడిలో ఏడుగురు, మన్మద్ పాఠశాలలో 21 మంది పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులవగా హారిక 9.8 జీపీఏ సాధించారు. పిప్రి పాఠశాలలో ఎనిమిది మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించగా శ్రీజ 9.7 జీపీఏ, పుస్పూర్‌లో 25 మందికి గాను 24 మంది ఉత్తీర్ణత సాధించారు. వర్షిత్‌కు 9.3 జీపీఏ, కన్కపూర్‌లో 29 మందికి గాను వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. నాగవర్షిణి, నాగపూజ, ప్రవళిక 9.5 జీపీఏ, గడ్‌చాందలో 33 మందికి గాను అందరూ ఉత్తీర్ణులవగా దీపిక 9.6జీపీఏ, కేజీబీవీలో 27మందికి గాను అందరూ ఉత్తీర్ణులవగా అక్షిత 9.8జీపీఏ, సంకీర్తన 9.7జీపీఏ సాధించారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

బైంసారూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని వీవోఏలు బైంసా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. వీవోఏల సమ్మె బుధవారం 22వ రోజుకుచేరింది. డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె చేపడుతామన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన వీవోఏల సమ్మె బుధవారం 22వ రోజుకు చేరింది. మంగళవారం ఈదురుగాలులకు టెంట్లు కూలిపోవడంతో వర్షంలోనే వీవోఏలు నిరసన తెలిపారు.

నేడు ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి

ఖానాపూర్: వీవోఏల సమస్యల ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నాలుగు మండలాల వీవోఏలు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వీవోఏలు లావణ్య, స్వప్న, రవీందర్, శ్రావణి, సురేష్ తదితరులు ఉన్నారు.

కడెం మండలంలో..



కె.సుసన్న, 10 జీపీఏ



విజేశ్, 9.8 జీపీఏ

కడెం: మండలంలోని కడెం, లింగాపూర్, పాత మద్దిపడగ ఉన్నత పాఠశాలలతోపాటు, నచ్చన్‌ఎల్లాపూర్ సాంఘీక సంక్షేమ గురుకులం, అల్లంపల్లి జీయర్ గురుకులం వంద శాతం ఫలితాలు సాధించాయి. లింగాపూర్ జెడ్పీఎస్ఎస్ చెందిన కుమ్మరి సుసన్న 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అల్లంపల్లి జీయర్ గురుకుల విద్యార్థి జాదవ్ విజేశ్ 9.8 జీపీఏ సాధించాడు. కడెం కేజీబీవీలో 96.42 శాతం, అంబారిపేట్ జెడ్పీ ఎస్ఎస్‌లో 93 శాతం ఫలితాలు నమోదైనట్లు ఇన్‌చార్జి ఎంఈవో తెలిపారు.

దస్తురాబాద్: మండలంలో పది ఫలితాలలో 98.5 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 138 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థిని రామగిరి త్రిష 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ప్రసాద్

లక్ష్మణచాంద: ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని ఏపీడీ వోస ప్రసాద్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని ఒడ్డెపెల్లి, చింతల్‌చాంద గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించడంతోపాటు కూలీలు జాగ్రత్తలు పాటించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో ప్రమీల, టీఏ దినేశ్, నారాయణ తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ముధోల్: మండలంలోని మచ్కల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం ఎంపీడీవో సురేశ్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించి పరీక్షల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఏపీవో శిరీష, టెక్నికల్ అసిస్టెంట్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఫిల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేత



వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: వేల పుస్తకాలు చదివానని, చాణిక్యుడినని చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్‌కు సోమేశ్‌కుమార్ సలహాలు అవసరమా అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమేశ్‌కుమార్‌తో పాటు ఇంతకు ముందు నియమించిన సలహాదారులను తొలగించాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో అవినీతికి తెరలేపి ధరణిని ప్రవేశపెట్టిన సోమేశ్‌కుమార్ తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్ట్ చేశారన్నారు. అక్కడ పోస్టింగ్ ఇవ్వకపోవడంతో స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఏంబడి రాజేశ్వర్, జునైద్, దశరథ్ రాజేశ్వర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

సారంగపూర్: తెలంగాణ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ అన్నారు. మండలంలోని రాంసింగ్ తండాలో ఆయన బుధవారం పర్యటించి అక్కడి ప్రజలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిధులు విడుదల చేయకపోవడంతో సర్పంచులు పంచాయతీ ట్రాక్టర్లకు ఈఎంఐలు చెల్లించలేక ఫైనాన్స్‌లకు అప్పగిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాచకొండ సాగర్, తేజునాయక్, రచ్చ మల్లేశ్, వినోద్, రాథోడ్ ఉమేశ్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

సారంగపూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో 1, డిసెంబర్ 2019 నుంచి 30 మార్చి 2023వరకు జరిగిన ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీలు గురువారం నుంచి చేపట్టనున్నట్లు ఎంపీడీఓ సరోజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న అడెల్లి, ఇప్పచెలిమ, 12న ప్యారమూర్, వంజర్, గోపాల్‌పేట్, ధని, జౌళి, కౌట్ల(బి), స్వర్ణ, బీరవెల్లి, కంకెట, దుప్యాతండా, హనుమాన్‌తండా, 13న ఆలూరు, తాండ్ర(జి), చించోలి(బి), సారంగాపూర్, మలక్‌చించోలి, 15న సాయినగర్, పెండల్‌దరి, అర్కాయితండా, పొట్య, లింగాపూర్, బోరిగాం, వైకుంఠాపూర్, రాంసింగ్‌తండా, జామ్, 16న యాకర్‌పెల్లి, నాగాపూర్, రవీంద్రనగర్, కుప్టి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి పనుల్లో అవకతవకలు, నిధుల దుర్వినియోగం, తదితర అంశాలపై తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించి గ్రామసభల్లో వివరాలను వెల్లడిస్తారని తెలిపారు.

ఆలయ పనులకు భూమి పూజ

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని కురన్నాపేట్‌లో హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రూ.20 లక్షల దేవాదాయశాఖ నిధులతో ఆలయం నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నల్లూరి పోశెట్టి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పొల శ్రీనివాస్, జగదీశ్, గంగిటి గోవర్ధన్, మహేశ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనూ జేపీఎస్‌ల దీక్ష

బైంసారూరల్/నిర్మల్‌చైన్‌గేట్: తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన దీక్ష బుధవారం 13వ రోజుకు చేరింది. ఈసందర్భంగా జోరువానలో సమ్మె కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం తమను రెగ్యులర్ చేసే వరకు సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. బైంసా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యదర్శులు సమ్మె కొనసాగిస్తున్నారు.

షరతుల్లేకుండా ధాన్యం కొనాలి

ఖానాపూర్: షరతుల్లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ లోకిని రాము మాట్లాడుతూ వర్షాలకు ధాన్యం పూర్తిగా తడిసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కోత విధించకుండా ధాన్యం కొనాలన్నారు. పానగంటి నరేశ్, నరసయ్య, హరీశ్, బాపురావు పాల్గొన్నారు.

వాసవి విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని వాసవి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. 38 మంది విద్యార్థులకు 10 జీపీఏ, 65 మంది విద్యార్థులకు 9.8 జీపీఏ, 43 మంది విద్యార్థులకు 9.7 జీపీఏ, 247 మంది విద్యార్థులకు 9 జీపీఏ, ఆపైన మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పోతారెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఇందులో పాఠశాల సెక్రెటరీ జగదీశ్‌రెడ్డి, అడ్వయిజర్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, శ్రీనివాస్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన విజయ హైస్కూల్



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నిర్మల్‌రూరల్: జిల్లాకేంద్రంలోని విజయ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. ఆరుగురు విద్యార్థులు డి.సాహితి, బి.రితికరెడ్డి, వై.శ్రేష్ఠ, డి.వినిత్మ, యం.రిషిత, కె.సాయికుమార్ 10 జీపీఏ సాధించారు. వీరిని బుధవారం పాఠశాలలో యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల జనరల్ సెక్రెటరీ అయ్యన్నగారి భూమయ్య, వైస్ ప్రెసిడెంట్ అంబరాణి ముదుల్కర్, కోశాధికారి ఆడెపు సుధాకర్, కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, సభ్యులు సీరం విజయలక్ష్మి, ఆమెడ కిషన్, ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుభీర్ మండలంలో 98శాతం ఉత్తీర్ణత



ఈశ్వర్, 10జీపీఏ



రాథోడ్ పల్లవి, 9.5



ఎల్.అనుష్క,9.3



సంగీత, 9.2 జీపీఏ

కుభీర్: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని వివిధ పాఠశాలల్లో 98 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలోని మాలేగాం పాఠశాలలో ఎస్.ఈశ్వర్ 10 జీపీఏ, కుభీర్ పాఠశాలలో రాథోడ్ పల్లవి 9.5 జీపీఏ, లింగపెల్లి అనుష్క 9.3 జీపీఏ, పల్సిలో సంగీత 9.2 జీపీఏ సాధించారు. మండలంలో 218 మంది విద్యార్థులకు గాను 214 మంది ఉత్తీర్ణులయ్యారు. కుభీర్, దొడర్నా, పార్డి(బి), కస్తూర్బా, మాలేగాం పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఈసందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు.

కుంటాల మండలంలో 99శాతం..



శ్రీకర్, 10 జీపీఏ



హర్షిత



లహరి



శ్రీహర్ష



ఎస్‌డీ.ముదాసిర్

కుంటాల: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ముత్యం ఓ ప్రకటనలో తెలిపారు. లింబా(కె) పాఠశాలలో, ఓలా ఉర్దూ, తెలుగు మీడియం పాఠశాలలో వంద శాతం, కుంటాల పాఠశాలలో 96 శాతం, కల్లూర్ పాఠశాలలో 95 శాతం, కల్లూర్ కస్తూర్బాలో వందశాతం, కుంటాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వెల్లడించారు. కుంటాల ఆదర్శ పాఠశాలలో 10 జీపీఏ సాధించిన శ్రీకర్, హర్షిత, లహరి, శ్రీ హర్ష, ఎస్.డి.ముదాసిర్ అనే విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ అభినందించారు.

లక్ష్మణచాంద మండలంలో వందశాతం..



లిఖిత, 9.8 జీపీఏ



మణిదీప్, 9.7 జీపీఏ

లక్ష్మణచాంద: మండలంలో ఏడు ఉన్నత పాఠశాలలు, ఓ కేజీబీవీ ఉండగా పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది. వడ్యాల్ ఉన్నత పాఠశాలలో 50 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో లిఖిత 9.8 జీపీఏ, జడ్డి మణిదీప్ 9.7జీపీఏ సాధించారు. లక్ష్మణచాంద పాఠశాలలోనూ 88 మంది ఉత్తీర్ణత సాధించగా ధర్మేంద 9.8జీపీఏ, ఇర్ఫాన్ 9.7 జీపీఏ సాధించారు. బాబాపూర్ పాఠశాలలో 25 మంది ఉత్తీర్ణులవగా శ్రీనిధి 9 జీపీఏ సాధించింది. శ్రీనిధి, మల్లాపూర్ పాఠశాలలో 18 మంది ఉత్తీర్ణులవగా నారాయణమ్మ 8.7 జీపీఏ, పీచరలో 19 మంది ఉత్తీర్ణులవగా రోహిణి 9.5 జీపీఏ సాధించింది. చామన్‌పెల్లి పాఠశాలలో 28 మంది ఉత్తీర్ణులవగా శ్రీనిత్య 9.3 జీపీఏ సాధించింది. పార్‌పెల్లిలో 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవగా శ్రీనిత్య 9.3 జీపీఏ, కేజీబీవీలో 37 మంది ఉత్తీర్ణులవగా రిషిత 9.3 జీపీఏ సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు.

'నర్సాపూర్(జి)'లో 98.95 శాతం ఉత్తీర్ణత



జి. రాణి, 9.5 జీపీఏ



సీహెచ్.దీక్షిత



ఎన్.ప్రవళిక



ఎం.అక్షయ



కె.శ్రావణి

నర్సాపూర్(జి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలవ్యాప్తంగా 98.95శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో శంకర్ తెలిపారు. కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత సాధించగా జి.రాణి, సీహెచ్.దీక్షిత, ఎన్.ప్రవళిక, ఎం.అక్షయ 9.5 జీపీఏ సాధించారు. నర్సాపూర్(జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందశాతం మంది ఉత్తీర్ణులవగా సీహెచ్.సుధీర్, పి.త్రిష, ఎస్.ప్రీతి 9.5 జీపీఏ సాధించారు. గొల్లమాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించగా కె.శ్రావణి 9.3 జీపీఏ సాధించింది. నర్సాపూర్(జి) ఉర్దూ ఉన్నత పాఠశాలలో 32 మందికి గాను 30 మంది ఉత్తీర్ణులయ్యారు. ముస్కాన్ 8.2 జీపీఏ సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు.

తానూరులో..



పల్లవి, 9.8జీపీఏ

తానూరు: మండలంలోని తానూరు ఉర్దూ పాఠశాల, బోరిగాం, ఎల్వి, ఝరి(బి), ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా, కోలూరు, భోసి, బెల్‌తరోడా జిల్లా పరిషత్ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో సుభాశ్ తెలిపారు. తానూరు తెలుగు, మరాఠీ మీడియం పాఠశాలలో విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. భోసి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని డి.పల్లవి 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది.